క్లుప్తంగా

బాధ్యతగా విధులు నిర్వహించాలి

వరికుంటపాడు: బీఎల్వోలు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎంపీడీఓ తోట వెంకటకృష్ణకుమారి అన్నారు. మండల పరిషత్‌ కార్యాలయ సమావేశ మందిరంలో బీఎల్వోలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా పోలింగ్‌ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలింగ్‌ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. తాగునీరు భోజన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఓటర్లకు సైతం తాగునీటి వసతి, నీడ సౌకర్యం కల్పించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పోలింగ్‌ ప్రారంభం నుంచి ముగిసే వరకు పోలింగ్‌ కేంద్రాల వద్ద అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రశాంత ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

వరికుంటపాడు: వేసవిని దృష్టిలో ఉంచుకుని గర్భిణులు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారిణి కరిష్మా సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతత్వ సురక్ష యోజన కింద 16 మంది గర్భిణులకు గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనతను అధిగమించేందుకు ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతినెలా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు సురక్షితమని, అక్కడే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ రాజశేఖర్‌రాజు, పీహెచ్‌ఎన్‌ సుశీలమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం



అల్లూరు: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్‌ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి కాటంరెడ్డి శివప్రియ 70 మంది గర్భిణులకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు. తమ కుమారుడు విక్రమాదిత్యరెడ్డి సహకారంతో గర్భిణులకు పౌష్టికాహారం అందజేసినట్లు ఆమె తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఫిర్యాదుతోనే సంక్షేమ పథకాలు ఆగాయి



సీతారామపురం: చంద్రబాబు ఫిర్యాదుతోనే సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధుల విడుదలకు ఎలక్షన్‌ కమిషన్‌ అభ్యంతరం తెలిపిందని మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ పీసీ అల్లూరురాజు తెలిపారు. సీతారామపురంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నవరత్నాల పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కరోనా సమయంలోనూ పేదల జీవితాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బటన్‌ నొక్కినా చంద్రబాబు ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్‌ అభ్యంతరం తెలపడంతో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమకాలేదన్నారు. గతంలో వలంటీర్లను అవహేళన చేసి మాట్లాడటం, ఆ తర్వాత అదే వలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అందాల్సిన పింఛన్లు అందకుండా చేసి వాళ్లను ఇబ్బందిపెట్టారన్నారు. పేదల ఉసురు తప్పకుండా చంద్రబాబుకు తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్లంతా జాగ్రత్తగా ఆలోచించి తమకు మంచిచేసే ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గాజులపల్లి రామ్మోహన్‌రెడ్డి, తిరుమలరెడ్డి, కాకర్ల కృష్ణయ్య, లకిడి బ్రహ్మయ్య, రాజారెడ్డి, పిడుగు నవీన్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి



వరికుంటపాడు: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని వరికుంటపాడు సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా మేకపాటి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ నాయకుడుగా మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. నియోజకవర్గ సమస్యలను సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.40 లక్షలను మంజూరు చేయించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలోనూ సొంత నిధులతో ఉచిత మినరల్‌ వాటర్‌ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని తెలిపారు.

చితికిన బతుకులు

కావ్య టిప్పర్లతో పదుల సంఖ్యలో ప్రమాదాలు
- చక్రాల కింద నలిగి అసువులు బాసిన అమాయకులు
- శాశ్వత అంగవైకల్యంతో మంచాలకే పరిమితమైన మరికొందరు
- బాధిత కుటుంబాలపై కనికరం చూపని కృష్ణారెడ్డి



అన్నవరంలోని క్వారీ

కావలి : కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ధన దాహానికి కొండలు కరిగిపోవడమే కాదు అమాయకుల నిండు ప్రాణాలు కూడా గాల్లో కలిసిపోయాయి. జలదంకి మండలం అన్నవరం క్వారీల నుంచి అక్రమంగా కంకర తరలించే క్రమంలో తక్కువ జీతానికి వస్తారనే ఉద్దేశంతో అనుభవం లేని యువకులు, మైనర్లను టిప్పర్‌ డ్రైవర్లుగా పెట్టుకోవడంతో పదుల సంఖ్యలో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. పలువురు అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోగా, పలువురు శాశ్వత అంగవైకల్యంతో మంచానికే పరిమితమయ్యారు. అన్నవరంలో సుమారు 150 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన కావ్య క్వారీ పేరుతో 200 అడుగుల మేర అక్రమంగా తవ్వకాలు సాగించి లక్షల మెట్రిక్‌ టన్నుల కంకరను తరలించారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో విచారణ చేపట్టి రూ.150 కోట్ల మేర జరిమానా విధించిందంటే తవ్వకాలు ఏ స్థాయిలో జరిగాయో అర్థం చేసుకోవచ్చు. ఈ కంకరను తరలించేందుకు కావ్యకు చెందిన టిప్పర్లు ప్రతిరోజూ 200 నుంచి 300 ట్రిప్పులు తిరిగేవి. ఇందుకోసం తక్కువ జీతానికి వచ్చే వారిని టిప్పర్లకు డ్రైవర్లుగా పెట్టుకున్నాడు. క్వారీలో పనిచేసే కూలీలు, మైనర్ల చేతికి టిప్పర్లు అప్పగించడంతో పదుల సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 2015–24 మధ్య కాలంలో కావ్య టిప్పర్ల కారణంగా జరిగిన ప్రమాదాల్లో సుమారు 9 మంది వరకు ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పదుల సంఖ్యలో అమాయకులు గాయపడి శాశ్వత అంగవైకల్యంతో మంచానికే పరిమితమైనట్లు సమాచారం. చాలా వరకు ప్రమాద ఘటనలు పోలీస్‌ స్టేషన్‌ వరకు చేరకుండానే కావ్య తనకున్న ధనబలంతో మేనేజ్‌ చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

కనికరం కూడా చూపకుండా...

మనకు తెలిసిన వాళ్లు ఎవరైనా రోడ్డు ప్రమాదాల్లో మన కళ్లముందు చనిపోతే మనసంతా బాధతో నిండిపోతుంది. మనకు చేతనైనంత సాయం చేయాలనిపిస్తుంది. అయితే కావ్య తన టిప్పర్ల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాల విషయంలో కనికరం చూపకుండా నిర్దయగా వ్యవహరించాడు. రోడ్డు ప్రమాదాల్లో ఇంటి పెద్దను కోల్పోయి జీవనాధారం లేక వీధిన పడిన కుటుంబాల విషయంలో కూడా పైసా సాయం చేయకుండా పైశాచికంగా వ్యవహరించాడు. పైపెచ్చు తన ఇంటికి రావద్దంటూ హెచ్చరించినట్లు బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. కావ్య చీకటి దందాతో తమ కుటుంబాల్లో చీకటి నిండిందని కన్నీటితో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

➠ జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన చిట్టేటి రఫీ (27) కావ్యకు చెందిన కంకర క్వారీలో డ్రైవర్‌గా పనిచేసేవాడు. భార్య, ఇద్దరు చిన్నపిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు. టిప్పర్‌ డ్రైవర్‌గా చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించలేక వేరే పని వెతుక్కునేందుకు పనిమానేశాడు. ఈ క్రమంలో సింగపూర్‌లో పనిచేసే అదే గ్రామానికి చెందిన చొప్పర ఏడుకొండలు (25) సెలవుల్లో భాగంగా స్వగ్రామానికి రావడంతో ఇద్దరూ కలిసి కావలికి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా గోపవరం వద్ద కావ్యకు చెందిన టిప్పర్‌ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. వీరి మట్టి ఖర్చులకు మాత్రమే డబ్బులు ఇచ్చి కావ్య చేతులు దులుపుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు కుటుంబాలు జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇలా కావ్య పాపాలకు పలు కుటుంబాలు చితికిపోయాయి.





➠ కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని శివాలయం రోడ్డుకు చెందిన హరికృష్ణ (25) అన్నవరంలోని కావ్య కృష్ణారెడ్డి క్వారీలో బిల్లులు రాసేవాడు. తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు. ప్రతిరోజూ కావలి నుంచి అన్నవరం వెళ్లి వచ్చేవాడు. ఏడాది క్రితం ఉదయగిరి రోడ్డులో తను పనిచేస్తున్న కంకర క్వారీకే చెందిన టిప్పర్‌ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికి అందివచ్చిన కొడుకు అర్థాంతరంగా టిప్పర్‌ చక్రాల కింద నలిగిపోవడంతో తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ప్రస్తుతం జీవనాధారం లేక అల్లాడిపోతున్నారు. సాయం చేయమని కావ్య ఇంటికి వెళితే చీదరించుకుని బయటకు పంపించేశాడు. ఘటన జరిగిన సమయంలో కనీసం మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు కూడా డబ్బులు లేక అవస్థ పడ్డారు. ఆ సమయంలో అంబులెన్స్‌కు డబ్బులు ఇచ్చేందుకు కూడా కావ్య నిరాకరించాడు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



కావలి: పార్టీలో చేరిన వారితో ఆదిలక్ష్మి

కావలి: పట్టణంలోని 28వ వార్డుకు చెందిన 40 కుటుంబాల టీడీపీ మద్దతుదారులు స్థానిక నాయకుడు కొండూరు శ్రీను ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు బాలసాకేత్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహేష్, వెంకి, పద్మ, మంగమ్మ, కావేరి, విజయమ్మ, లక్ష్మి ఉన్నారు.

సీతారామపురం: స్థానిక అరుంధతీయవాడకు చెందిన పది కుటుంబాల టీడీపీ మద్దతుదారులు పిడతల ఆనంద్‌ప్రసాద్, ప్రభాకర్, మంకెన శ్రీను, గిరి ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌ సీపీలో చేరారు. వారికి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ పీసీ అల్లూరురాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదినారాయణరావు, ఆదోని సుబ్బయ్య, కనుమర్లపూడి నాగార్జున, పవన్, నవీన్, బాబు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురంలో..

కావ్యను కావలి రైతాంగం క్షమించదు

- ప్రాంతాలు, ప్రజల మధ్యన చిచ్చుపెట్టడం దారుణం
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: కావలి చెరువుకు సాగునీటిని అడ్డుకుని జలదంకిని డెల్టాగా మారుస్తానని చెబుతున్న టీడీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని కావలి రైతాంగం ఎప్పటికీ క్షమించదని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముసునూరులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ప్రాంతాలు, ప్రజలు, రైతుల మధ్యన చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తున్న కావ్యపై తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతాంగమంతా సుభిక్షంగా ఉండాలని ప్రతిఒక్కరూ కోరుకోవాలే తప్ప ఓట్ల కోసం రెండు ప్రాంతాల రైతుల మధ్యన గొడవలు సృష్టించేలా వ్యవహరించకూడదని హితవు పలికారు. సంగం బ్యారేజీ నుంచి బైపాస్‌ కెనాల్‌ మంజూరు చేయించుకుంటే కావలితో పాటు జలదంకి మండలం కూడా సస్యశ్యామలంగా మారుతుందన్నారు. అయితే కావ్య కావలి చెరువుకు నీటిని అడ్డుకుని ఎడారిగా మారుస్తానని చెప్పడం దారుణమన్నారు. ఆయన తీరును కావలి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కావ్య జీవితమంతా మోసాలు, అబద్ధాలు, అక్రమాలు, రౌడీయిజంతోనే నిండి ఉందని, ఆయనో పెద్ద గజదొంగ అని ధ్వజమెత్తారు. అక్రమ కంకర క్వారీలు, తప్పుడు రిజిస్ట్రేషన్లు, ఆలయ భూముల్లో లేఅవుట్లు, ఒకే స్థలానికి తప్పుడు సర్వే నంబర్లతో రెండు, మూడు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ప్రజలు, ప్రభుత్వాన్ని, బ్యాంకులను మోసం చేశారని ఆరోపించారు. తన చుట్టూ రౌడీషీటర్లను, నేరచరిత్ర కలిగిన వారిని పెట్టుకుని తనకు వ్యతిరేకంగా ఉన్న వారిని బెదిరింపులకు గురిచేస్తున్న కావ్య త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కావ్య వంటి నీచులకు ఓటేస్తే కావలికి కీడు తప్పదన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ తరుపున కావలి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ మైనింగ్‌తో కోట్లాది రూపాయల దోపిడీ

కావ్య కృష్ణారెడ్డి అక్రమ కంకర క్వారీలతో 2007 నుంచి కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడ్డాడని ఎమ్మెల్యే రామిరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం నుంచి క్వారీ కోసం 9 ఎకరాలను లీజుకుని తీసుకుని ఆ భూమిలో మైనింగ్‌ చేపట్టలేదని తెలిపారు. అందులో క్రషర్, పెట్రోల్‌బంక్, పార్కింగ్‌ ఏరియా ఏర్పాటు చేసి ఆ పక్కనే ఉన్న 150 ఎకరాల భూమిలో 200 అడుగుల మేర లోతున కంకర తవ్వి వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డాడని ఆరోపించారు. కావ్య అక్రమాల గురించి తెలుసుకున్న మైనింగ్‌ అధికారులు కరెంటు బిల్లుల ఆధారంగా అక్రమాలు నిగ్గుతేల్చి రూ.142 కోట్లు జరిమానా విధించినట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టుకు సుమారు రూ.50 కోట్ల నుంచి రూ.75 కోట్ల విలువైన కంకర తరలించినట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్‌హార్బర్‌కు సుమారు రూ.150కోట్ల విలువైన కంకరను తరలించారని వివరించారు. అక్రమ మైనింగ్‌తో సుమారు రూ.400 కోట్లకుపైగా దోచుకున్నట్లు గణంకాలతో సహా వివరించారు. క్వారీల్లో అక్రమ బ్లాస్టింగులతో ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని సమీపంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలవాసులు ప్రశ్నిస్తే టిప్పర్లతో తొక్కించి చంపేస్తానని కావ్య బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అక్రమ సంపాదనతో ఆరు నెలల క్రితం వైఎస్సార్‌సీపీ తరుపున ఉదయగిరి టికెట్‌ను ఆశించగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాస్తవాలు పరిశీలించి తిరస్కరించారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మందా శ్రీనివాసులు, కలికి ప్రభాకర్‌రెడ్డి, పూనూరు శివకుమార్‌రెడ్డి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న అభినవ్‌రెడ్డి

ఉదయగిరి: వెనుకబడిన ఉదయగిరి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వలసల నివారణకు కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన తన తండ్రి, వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా కొండాయపాళెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయగిరి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేక యువత ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. ఇప్పటికే ఉదయగిరి ప్రాంతం నుంచి 15 వేల మందికిపైగా బెంగళూరులో చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. తన తండ్రి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఉదయగిరి ప్రాంతానికి పరిశ్రమలను తీసుకొచ్చి యువత వలస వెళ్లకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వలస వెళ్లిన వారిని కూడా తమ సొంత ఊర్లకు రప్పించే ప్రయత్నం చేస్తామన్నారు. రూ.160 కోట్ల అంచనా వ్యయంతో ఉదయగిరి దుర్గాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషిచేస్తామన్నారు. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌ పనులు పూర్తి చేయించి ఉదయగిరి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. నియోజకవర్గంలో 14 వేలకు మందికిపైగా యువత తొలిసారిగా ఓటు వేస్తున్నారని, వారందరూ విజ్ఞతతో ఆలోచించి ఫ్యాన్‌ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరకు ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నా, పేద ప్రజలకు మంచి జరగాలన్నా జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ, ఎల్లోమీడియా విషప్రచారాలను నమ్మి మోసపోకుండా తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ధర్మానికి, అధర్మానికి, మంచికి, చెడుకు, పేదలకు, పెత్తందారులకు మధ్యన జరుగుతున్న యుద్ధంలో వైఎస్సార్‌సీపీకి అండగా నిలబడి దీవించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, సర్పంచ్‌ కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి, మూలె వినయ్‌రెడ్డి, జీ శ్రీనివాసులురెడ్డి, ఇత్తడి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పదిలో నూరుశాతం ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న డీఈఓ రామారావు

వింజమూరు(ఉదయగిరి): పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఈఓ రామారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్‌ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా 88.17 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 15వ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లాలో 27,228 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 24,500 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. డిప్యూటీ డీఈఓ రఘురామయ్య, ఏఎంఓ సుధీర్‌బాబు, డీసీడీఓ మమత, స్థానిక హెచ్‌ఎం మాలకొండయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



ఉదయగిరి: కూల్‌డ్రింక్‌ షాపులో సోడా కలుపుతున్న మేకపాటి నిహారికారెడ్డి



సీతారామపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పద్మావతి



వింజమూరులో..



వరికుంటపాడు మండలంలో..

ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి మద్దతుగా పట్టణంలో మేకపాటి నిహారికారెడ్డి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. పార్టీ నాయకులు జీ ఓబుల్‌రెడ్డి, సలీం, తదితరులు పాల్గొన్నారు.

•వింజమూరు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఊటుకూరు, చిట్టేటిమిట్ట, వింజమూరు బంగ్లా సెంటర్, ఎస్టీ కాలనీ, తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్‌ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఓట్లు అభ్యర్థించారు.

వరికుంటపాడు: తొడుగుపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు మానం మస్తానయ్య, డీ నాగరాజు, పీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాగేశ్వరావు,దర్శి రమణయ్య. దగ్గినేని చిన్నవెంకుబాబు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని నమ్మి మోసపోవద్దు

సీతారామపురం: టీడీపీ నాయకులు చెబుతున్న మాయమాటలను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి ప్రజలకు సూచించారు. మండలంలోని పడమటిరొంపిదొడ్ల, పడమటి కోడిగుడ్లపాడు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, బసినేనిపల్లి, అయ్యవారిపల్లి సర్పంచ్‌లు విజయమ్మ, దుగ్గయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్‌రెడ్డి, బోడా ప్రసాద్‌రెడ్డి, కాశిరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిపాళెంలో బైక్‌ ర్యాలీ

కలిగిరి: మండలంలోని కృష్ణారెడ్డిపాళెం పంచాయతీలోని రాజుపాళెం, చంద్రారెడ్డిపాళెం, కృష్ణారెడ్డిపాళెం, కుడుములదిన్నెపాడు, నరసారెడ్డిపాళెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మేకపాటి అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ ర్యాలీ నిర్వహించారు. అభినవ్‌రెడ్డి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్‌ నలతాటి మహాలక్ష్మమ్మ, నాయకులు కూసుపాటి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, రఘురామిరెడ్డి, జయరామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, చెంగల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బైక్‌ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న అభినవ్‌రెడ్డి

కావ్యకు ఓటేస్తే కావలికి కన్నీరే

- జలదంకి మీదుగానే కావలి చెరువుకు సాగునీరు వెళ్లాలి
- జలదంకిని డెల్టాగా మార్చేందుకు కావలికి నీళ్లు ఆపేద్దాం
- కలకలం రేపుతున్న కావలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య వాఖ్యలు
- తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియో

కావలి: కావలి నియోజకవర్గాన్ని పూర్తిగా నాశనం చేయడమే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి లక్ష్యంగా కనిపిస్తుంది. ఒకవైపు రామాయపట్నం పోర్టు, మరోవైపు జువ్వలదిన్నె ఫిషింగ్‌హార్బర్, అనుబంధంగా ఏర్పాటు కానున్న పరిశ్రమలతో కనక పట్టణంగా మారబోతున్న కావలిని కావ్య ఏడారి ప్రాంతంగా మార్చేందుకు తహతహలాడుతున్నారు. ఇటీవల జలదంకి మండలం బ్రహ్మణక్రాకలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కావలి చెరువుకు నీళ్లు ఆపేసి జలదంకి మండలాన్ని డెల్టాగా మారుస్తానని చెబుతున్న వీడియో ఒకటి తాజాగా వైరల్‌గా మారింది. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలోనే ఈ వాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల బ్రహ్మణక్రాకలో నిర్వహించిన సమావేశంలో కావ్య మాట్లాడుతూ 'నేను జలదంకి బిడ్డను...కావలి ఎమ్మెల్యే కాబోతున్నా...ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జలదంకిని డెల్టాగా మారుస్తా. సోమశిల జలాలు కావలి చెరువుకు జలదంకి మీదుగానే వెళ్లాలి. కావలి చెరువుకు వెళ్లే నీటిని జలదంకిలో అడ్డుకుని అయినా సరే ఈ ప్రాంతాన్ని డెల్టాగా మారుస్తా' అంటూ వివాదాస్పద వాఖ్యలు చేశారు. వేదికపై ఉన్న వేమిరెడ్డి, వంటేరు కూడా ఈ వాఖ్యలను ఖండించకపోవడం గమనార్హం. తాజాగా ఈ వీడియో బయటకు రావడంతో కావలి ప్రాంత రైతులతో పాటు పట్టణ ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. కావలిని ఎడారిగా మార్చే కావ్య కుట్రలను సాగనివ్వబోమని స్పష్టం చేస్తున్నారు.

కావలి చెరువే ఆధారం

కావలి చెరువు ఆయకట్టు రైతాంగం సాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడంలోనూ కావలి చెరువే కీలకం. కావలి చెరువు కింద సుమారు 1769 వ్యవసాయ బోర్లు ఉన్నాయి. కావలి చెరువులో నీరు ఉంటేనే బోర్లు, బావుల్లోనూ ఉంటాయి. అదే విధంగా పట్టణంలోని సుమారు 41,500 కుటుంబాల దాహార్తిని తీర్చడంలోనూ కావలి చెరువుదే కీలకపాత్ర. చెరువులో నీరు లేకుంటే భూగర్భజలాలు అడుగంటి బోర్లు, బావులు ఎండిపోతాయి. అందుకే కావలి చెరువును బ్యాలెన్సింగ్‌ రిజర్వాయర్‌గా మార్చాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. కావలి చెరువును బ్యాలెన్సింగ్‌ రిజర్వాయర్‌గా మారిస్తే భవిష్యత్‌లో కూడా నీటికి ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. కావలికి మాత్రమే కాకుండా జలదంకి మండలానికి కూడా బ్యాలెన్సింగ్‌ రిజర్వాయర్‌తో విస్తృత ప్రయోజనాలు లభిస్తాయి. అయితే కావ్య మాత్రం ఏకంగా కావలి చెరువుకు వచ్చే నీటిను అడ్డుకుని జలదంకిని డెల్టాగా మారుస్తానని మాట్లాడడంపై పట్టణ ప్రజలను నిర్ఘాంత పరిచింది. రాజకీయ ప్రయోజనాల కోసం రెండు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడడం సరికాదని మండిపడుతున్నారు.

క్లుప్తంగా

పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించండి

• ఆర్డీఓ, ఆర్ఓ కె.మధులత



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మధులత

ఆత్మకూరు: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని ఆర్డీఓ, ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి కె.మధులత అధికారులకు సూచించారు. ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ఎంజీఆర్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సెక్టార్ అధికారులు, బీఎల్ఓలతో గురువారం ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల ఇప్పటికే నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో పూర్తి అవగాహన పొందిన సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్దేశించిన సమయాల్లో పోలింగ్ స్టేషన్లలో బాధ్యతగా ఉండాలన్నారు. ఈవీఎంల నిర్వహణలో అలసత్వం వద్దన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం తెలపాలన్నారు. అన్ని మండలాల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఓటును వినియోగించుకోండి

చేజర్ల: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని ఆర్డీఓ, ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి కె.మధులత సూచించారు. గురువారం చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామం ఎస్టీకాలనీలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ కోటారెడ్డి, తహసీల్దార్ గోపీకృష్ణ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడులో శుక్రవారం ఉదయం 9 గంటలకు, మహిమలూరు, రామస్వామిపల్లి పంచాయతీల్లో సాయంత్రం 4 గంటలకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉత్తీర్ణత శాతం పెంచండి

• డీఈఓ రామారావు



మాట్లాడుతున్న డీఈఓ రామారావు

ఆత్మకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి ఇటీవల ఫెయిలైన విద్యార్థులు ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలో జరిగే పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పీవీజీ రామారావు అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల హెచ్ఎంలు, ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. పలు జిల్లాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిన పాఠశాలల వివరాలు, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయుల వివరాలు డిజిటల్ బోర్డుపై ప్రదర్శించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ పదో తరగతి ఫెయిలైన విద్యార్థులకు త్వరలో మరోసారి పరీక్షలు నిర్వహిస్తారని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. నాడు–నేడు పనులు జరిగే పాఠశాలల హెచ్ఎంలు వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు ఆన్‌లైన్ తరగతులు పూర్తి చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ విద్యా ప్రమాణాలు పెరిగేలా కృషి చేయాలని సూచించారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు తమ పరిధిలోని పాఠశాలల సమగ్ర సమాచారం ప్రత్యేక డైరీలో సిద్ధం చేయాలన్నారు. ఇక నుంచి తాను నేరుగా కాంప్లెక్స్ హెచ్ఎంలతోనే సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్‌బాబు, ఏపీఓ ప్రసాద్, జీసీడీఓ మమత, నోడల్ అధికారి చెంచయ్య పాల్గొన్నారు.

పరామర్శ

సోమశిల: అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లికి చెందిన వీరదాసు వెంకటేష్ (23) నెల్లూరుపాళెం వద్ద రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతిచెందగా జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి గురువారం పాతదేవరాయపల్లికి వెళ్లి వెంకటేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జాతీయస్థాయి పోటీలకు చెన్నారెడ్డిపాళెం బాలిక

పొదలకూరు : జాతీయ టెన్నీస్‌బాల్ క్రికెట్ పోటీలకు మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలుకూరు శ్రీవల్లి ఎంపికైనట్లు క్రికెట్ అకాడమి కోచ్ మనోహర్ గురువారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన శ్రీవల్లిని అండర్–17 టెన్నీస్ బాల్ క్రికెట్ ఏపీ టీమ్‌కు కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు అహ్మదాబాద్‌లో నిర్వహించే జాతీయ టెన్నీస్ బాల్ క్రికెట్‌లో శ్రీవల్లి పాల్గొంటారు. దీనిపై శ్రీవల్లి తండ్రి అక్కెం బుజ్జిరెడ్డితో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపిద్దాం



సోమశిల: గ్రామస్తులతో సమావేశమైన రాపూరు వెంకటసుబ్బారెడ్డి



ఆత్మకూరు: 3వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ఆదిశేషయ్య తదితరులు



మర్రిపాడు: చుంచులూరులో..

సోమశిల: ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని అనంతసాగరం జెడ్పీటీసీ సభ్యుడు, పార్టీ మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. అనంతసాగరం మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చిచ్చు ఓబులమ్మ, ఉరిబిండి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ సూరా రామిరెడ్డి, అల్లంపాటి రామకృష్ణారెడ్డి, రాపూరు సుందరరామిరెడ్డి, ఉరిబిండి వెంకట కృష్ణారెడ్డి, జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రటరీ నాపా యువరాజ్, గుర్రం రాజేష్, కేతా వెంకటరెడ్డి, చిచ్చు రవి, కాకూరు కృష్ణారెడ్డి, చిలకా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మవరం వడ్డిపాళెంలో..

అనంతసాగరం మండలం బొమ్మవరం వడ్డిపాళెం గ్రామంలో జెడ్పీటీసీ సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి సూచనలతో జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యుడు అక్కలరెడ్డి కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కలరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పాళెం మధుసూదన్‌రెడ్డి, అక్కలరెడ్డి శ్వేత, సుబ్బరాయుడు, చెంచుకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగం మండలంలో..

సంగం: స్థానిక ఎస్సీకాలనీలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో మేకపాటి విక్రమ్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని, ఆయనను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దారా పెంచలయ్య, వేణు, అంజయ్య, భాస్కర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి ఆగని వలసల జోరు

అనుమసముద్రంపేట: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏఎస్‌పేట మండలంలో వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఏఎస్‌పేట మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం ఏఎస్‌పేట మండలం పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన టీడీపీ యువజన నాయకుడు కళ్యాణ్ తదితరులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, కోటిరెడ్డి, ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాదర్‌బాషా, రమేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలుపించుకుందాం

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలుపించుకొని మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ఇన్‌చార్జి షేక్ రిజ్వాన్, కొత్తపల్లి రామయ్య ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు.

అప్పారావుపాళెం ఎస్సీకాలనీలో..

ఆత్మకూరురూరల్: మండలంలోని అప్పారావుపాళెం ఎస్సీకాలనీలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి యర్రగుంట్ల పెంచలయ్య తదితరులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే అప్పారావుపాళెం ఎస్సీకాలనీలో స్థానిక యువకులు, మహిళలు గురువారం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

మర్రిపాడు: గత ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. గురువారం మర్రిపాడు మండలం డీసీపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె.జనార్దన్, గణపం చెన్నకృష్ణయ్య, వెన్నపూస సురేంద్ర, నరసారెడ్డి, దుర్గ, మన్నెం బ్రహ్మారెడ్డి, రేవూరు రఘురామిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

చుంచులూరు గ్రామంలో..

మర్రిపాడు: మండలంలోని చుంచులూరు గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రోశిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిక్కవరంలో..

తిక్కవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల యువత అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గంగినేని విజయ్‌కుమార్, బోయపాటి నాగేశ్వరరావు, ముప్పాళ్ల తిరుపతి, శాఖమూరి బాలకృష్ణ, బత్తిన ప్రసాద్, చంద్ర కరుణాకర్, బోయపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సంగం : ఎస్సీకాలనీలో..



ఆత్మకూరురూరల్: అప్పారావుపాళెం ఎస్సీకాలనీలో..



ఆత్మకూరురూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మర్రిపాడు: తిక్కవరం గ్రామంలో..



మర్రిపాడు: డీసీపల్లిలో..



అనుమసముద్రంపేట: పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజేశ్వరమ్మ



అనుమసముద్రంపేట: గండువారిపల్లిలో ప్రచారం



సోమశిల: బొమ్మవరం వడ్డిపాళెంలో..

వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి సముచితస్థానం



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

• ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని, వారికి పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో గురువారం చేజర్లకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ నజీర్ పలువురితో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, బొమ్మిరెడ్డి తారకనాథ్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు ఆదిశేషయ్య, శ్రావణ్‌కుమార్

ఆత్మకూరు: గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఆత్మకూరు పట్టణం 2వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ నాయకులు గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. 2వ వార్డు వెంకట్రావుపల్లికి చెందిన కిలారి శేషయ్య, బడే సుధాకర్‌రెడ్డి తదితరులు గత కొన్నేళ్లుగా టీడీపీలో ఉన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డి గెలుపునకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి ఆదిశేషయ్య, శ్రావణ్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శివకోటారెడ్డి, ఆంద్రా వెంకటసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి



ఓటుపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్క్రీన్

ఆత్మకూరు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓ, ఆర్ఓ కె.మధులత సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండ్ ప్రాంతంలో ఓటు హక్కు వినియోగంపై ప్రత్యేక కౌంటర్, వాహనంపై టీవీ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటర్లు తమకు ఇష్టమైన అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు.

నీటి తొట్టెల ఏర్పాటు



నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్న బంధం ఫౌండేషన్ సభ్యులు

మర్రిపాడు: మండలంలోని సరిహద్దు ప్రాంతం వెలిగోడు అటవీ ప్రాంతంలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు బంధం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సగిలి జయరామిరెడ్డి, సభ్యులు గురువారం నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు సమీపంలోని అటవీ ప్రాంతంలో మూగజీవాల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే అడవి జంతువులకు పండ్లు, ఫలహారాలు ఇచ్చి వాటి ఆకలి తీరుస్తున్నట్లు తెలిపారు.

అఖండ మెజారిటీతో గెలిపించండి



గండ్లవేదులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శ్రీకీర్తిరెడ్డి

• మేకపాటి శ్రీకీర్తిరెడ్డి

ఆత్మకూరురూరల్: రానున్న ఐదేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి శ్రీకీర్తిరెడ్డి కోరారు. మండలంలోని గండ్లవేడు, వెన్నవాడ గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల అభ్యున్నతికి దోహదపడ్డాయని తెలిపారు. గండ్లవేడు గ్రామంలో వైఎస్సార్‌సీపీకి ఘన విజయం అందించేలా తామంతా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయం చేకూరుస్తామని స్థానిక ప్రజలు శ్రీకీర్తిరెడ్డికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీకీర్తిరెడ్డి సోదరుడు అమిత్‌రెడ్డి, ఆత్మకూరు జెడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైస్ ఎంపీపీ ప్రమీల, తోడేటి భాగ్యమ్మ, నాయకులు కొల్లి అఖిల్‌నాయుడు, దొరస్వామినాయుడు, దాడి శ్రీనివాసులునాయుడు, దిశించర్ల ప్రసాద్, జగన్నాథం ప్రసాద్, ఏలూరు శ్రీహరి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి



ఆత్మకూరురూరల్: బట్టేపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూరురూరల్: గత ఐదేళ్లుగా పేదల సంక్షేమమే ధ్యేయంగా కులమతాలు, రాజకీయ పార్టీకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అధికారంలోకి తీసుకురావాలని బీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బొమ్మిరెడ్డి తారకనాథ్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు మండలం బట్టేపాడులో మున్సిపల్ వైస్ చైర్మన్ కేవీ శ్రావణ్‌కుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చిల్లూరు ఆదిశేషయ్య, సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి తదితరులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో జరిగిన దాష్టీకాలను గుర్తుచేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ వాసిపల్లి లక్ష్మీరెడ్డి, నాయకులు తూమాటి నారాయణరెడ్డి, తూమాటి ధనుంజయరెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.